క్లుప్తంగా

జిల్లా గ్రంథాలయం సందర్శన



కామారెడ్డి అర్బన్ : విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెంచేందుకు, పోటీ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేసేందుకు గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడుతాయని తాడ్వాయి మండల బ్రాహ్మణపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు అన్నారు. బ్రాహ్మణపల్లి విద్యార్థులు పలువురు ఆదివారం కామారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థను సందర్శించారు. అనంతరం వారు మాట్లాడారు. పాఠశాల టీచర్లు రమేశ్, సురేష్ పర్యవేక్షణలో జిల్లా గ్రంథాలయాన్ని సందర్శించి వివిధ పుస్తకాలను పరిశీలించారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి



బీబీపేట : తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ యాడారం మహిళలు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. గ్రామంలోని 6వ వార్డులో కొద్దిరోజులుగా తాగునీటి సమస్య తలెత్తిందని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినప్పటికీ పట్టించుకోవడం లేదని వాపోయారు. నీళ్ల లేకపోవడంతో పక్క కాలనీలో నుండి తీసుకోవాల్సి వస్తుందని, ఉదయం లేచిన నుండి నీళ్ల అవసరమున్నాయని తెలిపినా పట్టింపు లేదని వాపోయారు.

పోలింగ్‌స్టేషన్ల పరిశీలన



ఎల్లారెడ్డి : ఎల్లారెడ్డి మండలంలోని పలు పోలింగ్ స్టేషన్లను తహసీల్దార్ మహేందర్ కుమార్ ఆదివారం పరిశీలించారు. మండలంలోని కల్యాణి, తిమ్మారెడ్డి, వెల్లుట్ల, వెల్లుట్ల పేట, వెంకటాపూర్ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలలో విద్యుత్, నీటి సమస్య లాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని బీఎల్‌వోలకు సూచించారు. కార్యక్రమంలో గిర్దావార్ శ్రీనివాస్ తదితరులున్నారు.

రైతులకు సౌకర్యాలు కల్పించాలి



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సరిపడా సౌకర్యాలు కల్పించాలని తహసీల్దార్ మహేందర్‌కుమార్ అన్నారు. ఆదివారం ఎల్లారెడ్డి మండలంలోని వెంకటాపూర్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు తాగునీరు, టార్పాలిన్లు, రాత్రి సమయంలో విద్యుత్ కనెక్షన్‌లు కల్పించాలన్నారు. లారీల కొరత లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో గిర్దావార్ శ్రీనివాస్ తదితరులున్నారు.

ప్రారంభమైన అగ్నిమాపక వారోత్సవాలు



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): ఎల్లారెడ్డిలో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఆదివారం అగ్నిమాపక వారోత్సవాలను ప్రారంభించారు. అగ్ని మాపక కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో అగ్ని ప్రమాదంలో అమరులైన సిబ్బందికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది కిష్టయ్య తదితరులున్నారు.

అందోల్ సమావేశానికి బీజేపీ కార్యకర్తలు



సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు అందోల్ నియోజకవర్గంలో ఆదివారం నిర్వహించిన బూత్ స్థాయి కార్యకర్తల సమావేశానికి భారీగా తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు రాంరెడ్డి, ప్రధానకార్యదర్శి మార రమేశ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు మోహన్ రాజు తదితరులున్నారు.



జిల్లా పోలీసు కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పోలీసులు



లింగంపేటలో ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు..



బాన్సువాడలో ఎమ్మెల్యే పోచారం..



భిక్కనూరులో అంబేడ్కర్ యువజన సంఘం ర్యాలీ



తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్‌లో..

అంబేడ్కర్ బాటలో నడవాలి

భారత రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ జయంతిని జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. వాడవాడలా అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యేలు, అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. – సాక్షి నెట్‌వర్క్



దోమకొండలో..



బీబీపేటలో..



నగరంలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న టీఎన్జీవో నాయకులు



ఎల్లారెడ్డిలో..



తాడ్వాయి మండలపరిషత్ కార్యాలయంలో..



గాంధారిలో..



మద్నూర్‌లో జీపీ..



బాన్సువాడలో..



ఫత్లాపూర్‌లో మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌సింధే..



పిట్లంలో..



నర్వలో..



ఎల్లారెడ్డి తహసీల్దార్ కార్యాలయంలో..



పెద్దకొడప్‌గల్‌ అంబేడ్కర్ చౌరస్తాలో..



మాచారెడ్డిలో..



సదాశివనగర్‌లో..



రామారెడ్డిలో బీజేపీ ఆధ్వర్యంలో..



దేశాయిపేట్‌లో..



పట్టణంలో తపస్ ఆధ్వర్యంలో..



ఉగ్రవాయిలో..

జోరుగా పోలీసుల తనిఖీలు

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : నాగిరెడ్డిపేట మండలంలోని పోచారం చెక్ పోస్టు వద్ద కారులో తీసుకువెళ్తున్న రూ. 61,100ను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు ఆదివారం తెలిపారు. నస్రుల్లాబాద్‌కు చెందిన యూసుఫ్ హైదరాబాద్‌కు వెళ్తుండగా అతడి వద్ద నుంచి రూ. 61,100 స్వాధీనం చేసుకుని డీటీవో అధికారులకు అందజేసినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై రాజు, సిబ్బంది దక్షిణామూర్తి తదితరులున్నారు.

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : నాగిరెడ్డిపేట మండలంలోని పోచారం చెక్ పోస్ట్ వద్ద సీఐ రవీందర్‌నాయక్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి మహేందర్‌కుమార్‌తో కలిసి ఆదివారం వాహనాలను తనిఖీ చేశారు. ఎన్నికల్లో భాగంగా జిల్లా సరిహద్దులో ఏర్పాటు చేసిన చెక్ పోస్టును ఆయన పరిశీలించారు.

తాడ్వాయిలో..

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని కామారెడ్డి–ఎల్లారెడ్డి ప్రధాన రహదారిలో ఆదివారం పోలీసుల ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేశారు.



పోచారం చెక్‌పోస్టు వద్ద పోలీసుల తనిఖీలు

లైసెన్స్‌లు తదితర ధృవీకరణ పత్రాలతో పాటు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఏఎస్సై సంజీవులు, కానిస్టేబులు, హోంగార్డులు పాల్గొన్నారు.

పిట్లంలో..

పిట్లం(జుక్కల్): పార్లమెంట్ ఎన్నికల కోడ్ దృష్ట్యా మండలంలోని ప్రధాన రహదారులపై ఆదివారం పిట్లం పోలీసులు ముమ్మరంగా వాహనాలను తనిఖీలు చేస్తున్నారు. కార్యక్రమంలో ఎలక్షన్ అబ్జర్వర్ మనోహర్, పోలీస్ సిబ్బంది సాయగౌడ్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ అభ్యర్థి గెలుపే లక్ష్యం



పెద్దకొడప్‌గల్(జుక్కల) : పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి బీబీపాటిల్ గెలుపే లక్ష్యంగా ప్రచారాన్ని నిర్వహిస్తున్నామని బీజేపీ మండల అధ్యక్షుడు బాలాజీ పటేల్ తెలిపారు. ఆదివారం మండలంలోని కాటేపల్లి తండాలో గడపగడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అశోక్ పటేల్, సంజయ్ పటేల్, బామన్ జే తిలాల్, శ్రీ చంద్, కటికే అశోక్ తదితరులు పాల్గొన్నారు.

బీసీల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

బాన్సువాడ : బీసీల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్ అన్నారు. ఆదివారం బాన్సువాడలో తన నివాసంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో బీసీలను అణగదొక్కితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బీసీలకు ప్రత్యేక కార్పొరేషన్‌లు ఏర్పాటు చేసిందని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి సురేష్ షెట్కార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వనం గంగాధర్, జిల్లా నాయకులు హాజీ, ఇందూరి సంజీవులు, శ్రీధర్, జీవన్ తదితరులున్నారు.



కాసుల బాల్‌రాజ్‌ను సన్మానిస్తున్న నాయకులు

కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్‌ను వచ్చే ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు అన్నారు. ఆదివారం నాగిరెడ్డిపేటలో నిర్వహించిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పదేళ్ల ఎంపీగా ఉన్న ఎంపీ బీబీ పాటిల్ నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీధర్‌గౌడ్, రాంచంద్రారెడ్డి, విఠల్ తదితరులున్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు

సమాచారం..

నేడు గాంధారిలో బీఆర్ఎస్ సమావేశం



గాంధారి(ఎల్లారెడ్డి) : మండలంలోని మారుతి ఫంక్షన్ హాల్లో సోమవారం ఉదయం 10.30 గంటలకు జహీరాబాద్ పార్లమెంటు నియోజక వర్గం స్థాయి బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసినట్లు జెడ్పీటీసీ శంకర్ నాయక్, మాజీ ఏఎంసీ చైర్మన్ సత్యం ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు.

నేడు బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశం

బాన్సువాడ : పట్టణంలో సోమవారం బీఆర్ఎస్ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి నార్ల ఉదయ్ తెలిపారు. స్థానిక మీనా గార్డెన్‌లో నిర్వహించే బాన్సువాడ మండలం, మున్సిపాలిటీ కార్యకర్తల సమావేశానికి ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఎంపి అభ్యర్థి గాలి అనీల్‌కుమార్‌లు హాజరవుతున్నారని ఆయన అన్నారు.

బాల్య మిత్రుడికి ఆర్థికసాయం..

లింగంపేట(ఎల్లారెడ్డి) : మండలంలోని అయిలాపూర్ గ్రామానికి చెందిన మన్నె బాగయ్యకు పక్షవాతం వచ్చి ఏడాదికాలంగా ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతుండడంతో విషయం తెలుసుకున్న బాల్య మిత్రులు ఆదివారం ఆర్థికసాయం చేశారు. అయిలాపూర్‌కు వెళ్లి మిత్రునికి రూ.34,000 అందజేశారు. కార్యక్రమంలో మిత్రులు సాయిలు, న్యాయవాది నారాయణ, భాషు, శ్రీకాంత్‌రెడ్డి, బాలమల్లు, బాలరాజు, రాజారాం, రియాజ్, జామీర్, ఖాజా, నర్సింలు, రాజేందర్, ముకుందరెడ్డి, శ్రీరాం పాల్గొన్నారు.



ఆర్థిక సహాయం అందజేస్తున్న స్నేహితులు

ముదిరాజ్ సంఘం కార్యవర్గం ఎన్నిక



నిజాంసాగర్(జుక్కల్) : మహమ్మద్ నగర్ మండలంలోని నర్వ గ్రామ ముదిరాజ్ సంఘం కార్యవర్గాన్ని ఆదివారం ముదిరాజ్ కులస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా పెంటబోయిన కాశీనాథ్, ప్రధాన కార్యదర్శిగా పెంటబోయిన రాజు, ఉపాధ్యక్షులుగా కాయితి శ్రీను, సంగెం రాములు, పెంటబోయిన కాశయ్య, కోశాధికారిగా శిరిగిరి సాయిరాం, ఉపకోశాధికారిగా గొట్టం గంగాధర్, కార్యవర్గ సభ్యులుగా అంజయ్య, రాంచందర్, సిద్దు, వెంకటి, సలహాదారులుగా గొట్టం నర్సింలు తదితరులున్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



పిట్లం(జుక్కల్) : ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు సమక్షంలో ఇతర పార్టీలకు చెందిన పలువురు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండలంలోని అన్నారం గ్రామంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు, ఇతర పార్టీలకు చెందిన వార్డు సభ్యులు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

సంక్షిప్తం

అయ్యప్ప జన్మదినం సందర్భంగా అన్నదానం



మద్నూర్(జుక్కల్) : మండల కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద హనుమాన్ ఆలయంలో ఆదివారం శబరిమల అయ్యప్ప స్వామి జన్మదినోత్సవ కార్యక్రమాన్ని భక్తులు నిర్వహించారు. అయ్యప్ప భక్తులు పీట పూజ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప జన్మదినం సందర్భంగా నరేష్‌గౌడ్ స్వామి భక్తులకు అన్నదానం చేశారు.

పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండలంలోని పద్మాజీవాడిలో ఆదివారం పద్మశాలి సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మడిపెద్ది సంఘయ్య, ఉపాధ్యక్షుడిగా శామయి బాలయ్య, కోశాధికారిగా బత్తిని తిరుపతి, కార్యదర్శిగా సామల సంజీవులు, సహాయకార్యదర్శిగా కర్రె కిషన్‌లను ఎన్నుకున్నారు.

చలివేంద్రం ప్రారంభం

ఎల్లారెడ్డి : ఎల్లారెడ్డిలో చలివేంద్రాన్ని ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు ఆదివారం ప్రారంభించారు. పట్టణ శివారులోని ఎద వర్షిప్ చర్చి ఆవరణలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో చర్చి సిస్టర్ లీనా హెప్సీబా, ఫాదర్ శ్రీనివాస చారి తదితరులున్నారు.

మెగా వైద్య శిబిరం



మాచారెడ్డి : అంబేడ్కర్ జయంతి సందర్భంగా మండలంలోని అక్కాపూర్‌లో కామారెడ్డిలోని మాతృశ్రీ వైద్యురాలు శ్రావణికరెడ్డిఆధ్వర్యంలో ఆదివారం మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. దాదాపు 200 మందికి పైగా ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యులు మునిసాహిత్, గ్రామస్తులు ఎల్లయ్య,బాబు,శ్యామ్,విజయ్ తదితరులు అన్నారు.

సెల్‌ఫోన్ అందజేత

బీబీపేట: మండల కేంద్రానికి చెందిన చరణ్‌తేజ ఈనెల 8న బీబీపేటలో సెల్‌ఫోన్ పోగొట్టుకున్నాడు. దీంతో ఆయన పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు సీఈఐఆర్ యాప్ ద్వారా మొబైల్‌ను గుర్తించారు. సెల్ ఫోన్‌ను పట్టుకొని బాధితుడికి ఎస్సై ప్రభాకర్ ఆధ్వర్యంలో అందజేశారు.

‘బీఎడ్ కళాశాలలపై చర్యలేవి’

కామారెడ్డి అర్బన్ : తెయూ పరిధిలోని బీఈడీ కళాశాలలను తనిఖీ చేసి వాటిపై చర్యలు తీసుకునే నాథుడే లేరని టీఎస్‌పీఎస్‌ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలు ఆరోపించారు. ఆదివారం ఆయన మాట్లాడారు. బోధన్‌లోని శ్రీచైతన్య, సెయింట్ థామస్ కళాశాలల్లో 32 మంది అధ్యాపకులు పనిచేయాల్సి ఉండగా కేవలం నలుగురు ఉన్నప్పటికి అనుబంధ గుర్తింపు ఇచ్చినట్టు పేర్కొన్నారు. ఈ విషయమై ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేయనున్నట్లు బాలు అన్నారు.